క్లుప్తంగా

పేదలకు ఇళ్లు



నర్సింహులపేట: ఇళ్లు లేని, స్థలం ఉన్న నిరుపేదలకు ఇళ్లు వస్తాయని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభం, శంకుస్థాపనలో భాగంగా బుధవారం మండలంలోని ముంగిమడుగు, నర్సింహపురం, లాలీతండా, పత్నీతండా, కొత్తతండా, బొడ్డితండా, పకీరతండాలో పర్యటించారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ టేకుల సుశీల, సర్పంచ్‌లు మధారి, శంకర్‌గౌడ్, శంకర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యుడు రవినాయక్, నాయకులు యాద గిరిరెడ్డి, దేవేందర్, సురేష్ పాల్గొన్నారు.

రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం..



గార్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే ఇస్తామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం గార్లలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, రాము, జవహర్‌లాల్, హరి, రాములు, సాయికుమార్, నానిగౌడ్ పాల్గొన్నారు.

16న పట్టణ ప్రగతి దినోత్సవం

మహబూబాబాద్: దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మానుకోట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈనెల 16న మున్సిపాలిటీ పట్టణ ప్రగతి దినోత్సవం ఉంటుందని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్దన్, సూర్నపు సోమయ్య పాల్గొన్నారు.

అక్రమ దత్తత నేరం

మహబూబాబాద్: అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలరక్షా భవన్‌లో గార్ల మండలానికి చెందిన దంపతులు పాపను బయ్యారం మండలానికి చెందిన దంపతులు దత్తత తీసుకోగా ఆవిషయంలో వారికి కౌన్సెలింగ్ చేసి సొంత తల్లిదండ్రులకు పాపను అప్పగించారు. ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ.. అక్రమ దత్తత వల్ల పిల్లల రక్షణకు భంగం వాటిల్లుతుందన్నారు. పిల్లలను చట్ట ప్రకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

హక్కు పత్రాలు ఇవ్వాలి

గార్ల: మండలంలోని పుల్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలో గిరిజనులు తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీజేఎస్ మండల కార్యదర్శి బి.హరినాయక్, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సక్రు, హర్యానాయక్, సరిలాల్, హరిదాస్, రైతులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలు



కురవి: మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకల్లో భాగంగా రెండోరోజు బుధవారం వేద పండితులు, బొడ్రాయి దాత బుక్కావీరన్న పాత బొడ్రాయిని తొలగించేందుకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల జయజయధ్వానాల నడుమ ధాన్యాధివాస పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ నూతక్కిపద్మనర్సింహరావు శ్రీరామమందిరం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. మైదానంలో బాదె వెంకటరమణ జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వేదపండితులు నర్సింహమూర్తి, రాధాకృష్ణ, సాంబయ్య, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి జలాభిషేకం

కురవి: మండల కేంద్రంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికి నూతనంగా పెద్ద చెరువు కట్టపై ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం యాదవ కులస్తులు గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు.

కొనసాగుతున్న 'బడిబాట'



మరిపెడ రూరల్: రేక్యతండాలో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లిలో..



పెద్దవంగర: పోచంపల్లిలో బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

మరిపెడ రూరల్: బడీడు పిల్లలను తప్పక బడిలో చేర్పాలని వెంకంపాడు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం.రవీందర్ అన్నారు. బుధవారం రేక్యతండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గౌతమి, విద్య కమిటీ చైర్మన్ విజయ, బీఆర్ఎస్ నాయకులు గుగులోతు రాజు, అంగన్‌వాడీ టీచర్ సబిత, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్ల: బడీడు పిల్లలను గుర్తించి పిల్లలను బడిలో చేర్పించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎం.రామచంద్రు ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం మండలం లోని నగరం గ్రామంలో ఆయన బడిబాట ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శంకర్, హెచ్‌ఎం ఆర్.రూప్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉత్సాహంగా బడిబాట నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనంతగిరి వెంకట్రాంనర్సయ్య, రామసహాయం శ్రీధర్ రెడ్డి, అక్కర సోమేశ్వర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దవంగర: బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని హెచ్‌ఎం జీ రమేష్ అన్నారు. మండలంలోని పోచంపల్లి, జయరాం తండా, పడమటి తండాల్లో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు యాకుబ్, దేవేందర్, మోతీరాం పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఫారూక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురవి: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కొత్తూరు(సీ) ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమితాబచ్చన్, డి.శ్రీలక్ష్మీ, బాలాజీ పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రభుత్వ పాఠశాలలో పట్టుదలతో చదివి పది పరీక్షలో 10/10 సాధించడం హర్షనీయం అని మానుకోట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దముప్పారం ఐస్కూల్ ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయులు రాపోలు విజయ్‌కుమార్, మేరుగు రమేష్, సూరం ఉపేందర్‌రెడ్డి, దేవిసింగ్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



తనిఖీ చేస్తున్న అధికారులు

గూడూరు: ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలతోపాటు కేంద్ర ప్రభుత్వ అనుమతి లేని పత్తి విత్తనాలను విక్రయిస్తే వారిపై విత్తన చట్టం ప్రకారం చర్యలు తప్పవని సాంకేతిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి.రాజనరేందర్, డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.లక్ష్మీనారాయణ, జిల్లా సాంకేతిక వ్యవసాయ శాఖ అధికారి జి.సారయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని శారద ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, మన గ్రోమోర్ సెంటర్ దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతూ విత్తనాల ప్యాకెట్లు అమ్ముతున్నట్లు తెలిస్తే మండల వ్యవసాయ అధికారి అల్లె రాకేష్‌కు తెలపాలని కోరారు.

బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



నెహ్రూసెంటర్: నిరసన తెలుపుతున్న సంఘాల నాయకులు

నెహ్రూసెంటర్: మహిళా రెజ్లర్లపై లైంగికదాడులను ఖండిస్తున్నామని, వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో పీఓడబ్ల్యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి హలావత్ లింగన్న, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి దేవేందర్ పాల్గొన్నారు.

డోర్నకల్: బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బడేటి సైదులు, వెంకటేశ్వర్లు, పున్నయ్య, రాము, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: బ్రిజ్‌భూషన్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జెల్లె జయరాజ్ అన్నారు. కార్యక్రమంలో ఎండీ అఫ్జల్, చింతల కుమార్, శ్రీను, ఎల్లయ్య పాల్గొన్నారు.

'చెరువుల పండుగ'కు ఏర్పాట్లు పూర్తి



గూడూరు: మాట్లాడుతున్న తహసీల్దార్

గూడూరు: ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే చెరువుల పండుగకు ప్రతీ ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. చెరువుల పండుగ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని, గూడూరు సమీప బొమ్మాయికుంటకట్టపై వేడుకల అనంతరం భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి బీమానాయక్ పాల్గొన్నారు.

డోర్నకల్: చెరువుల పండుగ కోసం పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లు పూర్తి చేశామని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. పట్టణ శివారులోని పెద్ద చెరువు వద్ద చెరువుల పండుగ కోసం ప్రొక్లెయినర్ వాహనంతో చెరువు కట్టతోపాటు పరిసరాలను శుభ్రపరిచారు

కేసీఆర్ మనందరికి దిక్సూచి

మరిపెడ: సీఎం కేసీఆర్ మనందరికి దిక్సూచిలాంటి వారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర అన్నారు. బుధవారం ఆమె మట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలో 10వ తేదీన గ్రామాలల్లో, తండాల్లో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డీఎస్ రవిచంద్రలు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు.

రైలు కిందపడి మహిళ మృతి

డోర్నకల్: డోర్నకల్ రైల్వేస్టేషన్ నాల్గో ప్లాట్‌ఫారం రైలు పట్టాలపై బుధవారం గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు జీఆర్‌పీ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ఎస్సై అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలు పింక్ కలర్ చీర, ఎరుపు రంగు జాకెట్ ధరించిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రైలునుంచి జారిపడి ఒకరు..

కేసముద్రం: ప్రమాదవశాత్తు రైల్లో నుంచి గుర్తు తెలియని వ్యక్తి జారి పడి మృతి చెందిన సంఘటన మండలంలోని ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటికన్నె-నెక్కొండ రైల్వే స్టేషన్‌ల మధ్యగల 415/9-7కిలో మీటర్ వద్ద గుర్తు తెలియని రైలులో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి ఫుట్ డోర్ వద్ద నుంచి జారి పడిపోవడంతో తల పగిలి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వయస్సు 30-35 సంవత్సరాలు, మృతిడి ఎడమ చేతిపై అమ్మ, నాగుపాము పడగ పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు రైల్వే కానిస్టేబుల్ భాస్కర్ తెలిపారు

కల్మషం లేని నాయకుడు లక్ష్మణ్



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు: కల్మషం లేని మంచి నాయకుడిని కోల్పోయామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు లక్ష్మణ్(45) అనారోగ్యంతో చికిత్స పొందుతూ వరంగల్ ఆసుపత్రిలో బుధవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ మృతుడి స్వగ్రామం చిన్ననాగారం వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డితో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరిరెడ్డి, మండల ఫోరం అధ్యక్షుడు బీముడు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి

బయ్యారం: కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ప్రజాపంథా ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు లచ్చయ్య, భద్రయ్య, రాము, అప్పయ్య, పూర్ణ, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు విస్మరించిన ప్రభుత్వాలు



దోర్నకల్: మాట్లాడుతున్న నల్లు సుధాకర్‌రెడ్డి

డోర్నకల్: ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీకు ప్రజలు బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. బుధవారం పార్టీ మండల సమితి సమావేశంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 11న కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జనకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు నెల్లూరు నాగేశ్వర్‌రావు, పోగుల శ్రీనివాస్‌గౌడ్, ప్రభేష్, గుంశావళి, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరగున్న చలో కొత్తగూడెం ప్రజాగర్జనను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సభ వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, కట్లోజు పాండురంగాచారి, మేక వీరన్న, బానోత్ లింగ్యానాయక్, రవీందర్ పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన పూజలు



గూడూరు: పూజలు నిర్వహిస్తున్న మహిళలు



కేసముద్రం: అమీనాపురంలో..

గూడూరు: మండల కేంద్రంలోని గొల్లగూడెం సమీపంలో కురుమగొల్ల సంఘం నూతనంగా నిర్మించిన దేవాలయంలో బీరన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు ముందుగా, బుధవారం అష్టలక్ష్మి కుంకుమ పూజలను 108 మంది ముత్తయిదువులచే అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వలబోజు భానుప్రకాష్‌శాస్త్రి వేద బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కుండె కిషన్, ప్రధాన కార్యదర్శి కోరె పాపయ్య, పెద్దగొల్ల మండల కొమురయ్య, సారగొల్ల మంగ చేరాలు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కురుమ గొల్ల సంఘం పెద్దలు చీర భిక్షపతి, కోరె కొమురయ్య, మండల మల్లేష్, ఉపేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

అమీనాపురంలో..

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలోగల శ్రీ భూలీల సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సామూహిక కుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



పోలీస్‌స్టేషన్‌లో ప్రేమజంట

డోర్నకల్: ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంట తమకు రక్షణ కల్పించాలని కోరుతూ డోర్నకల్ పోలీసులను ఆశ్రయించారు. డోర్నకల్ శివారు రాజుతండాకు చెందిన బానోత్ ప్రేమ్‌కుమార్, మహబూబాబాద్ పట్టణంలోని బాబూనాయక్‌తండాకు చెందిన మాళోత్ పూర్ణ కొంతకాలంగా ప్రేమించుకుని మంగళవారం భద్రాచలంలో వివాహం చేసుకున్నారు. పూర్ణ కుటుంబ సభ్యులు తమ కూతురును కిడ్నాప్ చేశారని మహబూబాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో బుధవారం ప్రేమ్‌కుమార్, పూర్ణ డోర్నకల్ పోలీసులను ఆశ్రయించారు. మేజర్ అయిన మాకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.

విచారణ చేపట్టాలి

నెహ్రూసెంటర్: గిరిజన మహిళను వేధింపులకు గురి చేసిన ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ అన్నారు. ఈ మేరకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు, ఆస్పత్రి ఏజెన్సీ నిర్వాహకుడికి బుధవారం వినతిపత్రం అందజేశారు.

పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన పులుగుజ్జు నగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సంక్షిప్త సమాచారం

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

నెహ్రూసెంటర్: ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు డబుల్ బెడ్రూంలు కట్టించి పట్టాలు ఇవ్వాలని ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల కాలనీలో గుగ్గిళ్ల పీరయ్య అధ్యక్షతన సమావేశం బుధవారం నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి

గార్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున తల్లితండ్రులు తమ పిల్లలను కళాశాలలో చేర్పించాలని ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు జోగ్యానాయక్, రవీందర్, సోమన్న, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు జరిపే అర్హత లేదు

మహబూబాబాద్ రూరల్: దశాబ్ది ఉత్సవాల పేరిట వేడుకలు జరిపే నైతిక అర్హత కేసీఆర్ ప్రభుత్వానికి లేదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కేసముద్రం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, కొమురయ్య, సైదులు, పెంటయ్య, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు

గూడూరు: అధికారం చేపట్టాక ఇంటికో ఉద్యోగం ఇస్తానని, ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని సీపీఐ (ఎంఎల్) సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య బుధవారం అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, లక్ష్మి, వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

బయ్యారం: మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ గంగాభవాని జాతర సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జెడ్పీ చైర్‌పర్సన్ బిందు బుధవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూలమధూకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, వార్డు సభ్యులు వీరన్న, నాయకులు పాల్గొన్నారు.


లక్ష్మీగణపతి హోమం

మహబూబాబాద్ రూరల్: సంకష్టహర చతుర్థి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో బుధవారం లక్ష్మీగణపతి హోమం భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

చెక్కుల పంపిణీ

కొత్తగూడ: మండలంలోని బొత్తవానిగూడెం గ్రామానికి చెందిన కుంజ బుచ్చమ్మ, కొత్తపెల్లి గ్రామానికి చెందిన వినోద్‌లకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

లేగ దూడల పంపిణీ



కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో మహాలక్ష్మి గోశాల, తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వరారవు ఆధ్వర్యంలో బుధవారం రైతులకు లేగ దూడలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రయేష్, యాకయ్య పాల్గొన్నారు.

ఆలయానికి గోపురం, గంట బహూకరణ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం వీరారంలో ముదిరాజ్‌ల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లి నూతన ఆలయానికి గోపురం, గంటను దాత మోత్కురి ఈశ్వరాచారి బుధవారం బహూకరణ చేశాడు.

హద్దుల ఏర్పాటు

కేసముద్రం: మండల కేంద్రంలోని తాళ్లపూసపెల్లి గ్రామంలో 385, 399 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో హద్దుల ఏర్పాటు చేసినట్లు ఆర్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన 36గుంటల స్థలాన్ని ఈనెల 9న నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల విజిత రవీందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ప్రధాన ద్వార ప్రతిష్ఠ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర బజారులో గల స్వయంభు శ్రీవెంకటేశ్వర దేవస్థానంలో గురువారం ఉదయం 8:15 గంటలకు గర్భగుడికి సంబంధించిన ప్రధాన ద్వారం దర్వాజ ప్రతిష్ఠ పూజలు జరుగుతాయని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గద్దె రవి, అధ్యక్షుడు అలుగువెల్లి వీరన్న బుధవారం తెలిపారు.

లబ్ధిదారుల ఎంపిక

మరిపెడ రూరల్: ఆనెపురం గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న 75 గజాల ఇంటి స్థలం పంపిణీ కోసం అర్హులను ఎంపిక చేసినట్లు మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ తెలిపారు. మరిపెడ మండలం ఆనెపురంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నంద, సర్పంచ్ దామర్ల వీరన్న, ఎంపీటీసీ చిట్టిఅమర్‌సింగ్ పాల్గొన్నారు.

సన్మానం

గూడూరు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బోడ ఎల్లయ్య ఇటీవల దళితరత్న అవార్డును ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అందించారు. బుధవారం గూడూరులో ఎల్లయ్యను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎల్లంకి మల్లయ్య, బోడ సూరయ్య, పోలెపాక యాకయ్య, సాంబయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలి

గూడూరు: జిల్లా కేంద్రంలో దివ్యాంగులు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి, వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలని వీహెచ్‌పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన వీహెచ్‌పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో దివ్యాంగులు లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీరాములు, ప్రభాకర్, పాషా, ఇబ్రహీం, రామోజీ పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా ఉద్యోగం



తొర్రూరు రూరల్: అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా మండలంలోని కొమ్మనపెల్లి తండాకు చెందిన పాడ్య ప్రవీణ్‌నాయక్ బుధవారం ఉద్యోగాన్ని సాధించాడు. ఇటీవల నిర్వహించిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలో పాల్గొని తన ప్రతిభను చాటాడు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నెల్లికుదురు: శవాలపై కేసీఆర్ ప్రభుత్వం ఉత్సవాలు చేసుకుంటుందని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో యువకుడు తోట యశ్వంత్ మృతి చెందాడు. చిన్ననాగారంలో అనారోగ్యంతో ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు లక్ష్మణ్ మృతి చెందగా బాధిత కుటుంబాలను బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చెందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మురళీనాయక్ పరామర్శించి నివాళులర్పించారు.

గూడూరు: మండలంలోని లైన్‌తండాకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు బానోతు సోనా (48) బుధవారం మృతి చెందగా మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థికసాయం చేశారు.